Language Code : **18**

इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This booklet contains **20** Printed pages.

# SAS-24-II

**प्रश्न-पत्र-II / PAPER-II**

**तेलुगू भाषा परिशिष्ट**

**Telugu Language Supplement**

**भाग-IV & V / PART-IV & V**

**मुख्य परीक्षा पुस्तिका संख्या / Main Test Booklet No.**

**मुख्य परीक्षा पुस्तिका कोड / Main Test Booklet Code**

**O**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगू में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें। / FOR INSTRUCTIONS IN TELUGU SEE PAGE 2 OF THIS BOOKLET.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगू** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **O**। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगू) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगू) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगू भाषा से संबंधित प्रश्न दिए गए हैं। **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगू के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा-I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## INSTRUCTIONS FOR CANDIDATES

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page/ marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **O**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language-I (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language-II (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ______________________
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) / Roll Number : in figures ______________________
: शब्दों में / in words ______________________

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ______________________
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ______________________ निरीक्षक के हस्ताक्षर : ______________________
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile Signature Stamp of
Centre Superintendent : ______________________

Language Code : **18**

# SAS-24-II

పరీక్ష పుస్తక సంకేతం

**O**

ఈ చిన్న పుస్తకములో 20 పుటలు కలవు.

ప్రశ్న పత్రం–II

**తెలుగు భాష సప్లిమెంట్**

**భాగము IV మరియు V**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరపమని చెప్పే వరకు తెరపవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (19 మరియు 20)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం **నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును** మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **O**. జవాబు పత్రాలలో **సైడ్–2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :

   **భాగం–IV : భాష I – (తెలుగు)** (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   **భాగం–V : భాష II – (తెలుగు)** (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం–IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలును (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో)______________________

: (అక్షరాలలో) ______________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం)______________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ______________

Facsimile signature stamp of
Centre Superintendent ______________________

**అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-IV (Q.No. 91-120)**, if they have opted **TELUGU** as **Language-I** only.

## PART-IV

## LANGUAGE-I

## TELUGU

**అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-IV లోని (ప్రశ్న సంఖ్య 91 - 120 లకు) సమాధానాలు రాయాలి.**

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 91 నుండి 99 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

శ్రీరాముని పేరు వచింపబడిన శతకములలో భక్తిశతక సామాన్య లక్షణములతో పాటు ఏదియో ఒక విశిష్టధర్మము కనిపించును. అట్టి శతకములలో కొన్ని ఇవి : కోదండరామశతకము విద్వాన్ వరప్రసాదరాయకవి విరచితము. వర ప్రసాదరాయకవి ఉద్యోగవశమున బదిలిఆయి వస్తుసామగ్రితో బండిలో ప్రయాణము చేయు సంబర్భమున మార్గమధ్యమున నదినిదాటుచుండ బ్రమాదము సంభవించి కొంత సామాను నదిలో కొట్టుకొనిపోయినది. మఱియొక సందర్భమున ఇంటిలో దొంగతనము జరిగినది. ఇట్టి కష్టములకు గుఱియై ప్రసాద రాయకవి మనశ్శాంతి నిమిత్తమై కోదండరామస్వామిని దర్శించి ఈ శతకమును 1940లో రచించెను. శతకమును ఖండములుగ విభజించుట ఇందు గమనింపదగిన ప్రధానాంశము. ఒక్కొక్క ఖండమున ముప్పదిమూడుపద్యములు గలవు. జానకీవల్లభశతకమున గురుమూర్తికవి తన మనుమని ఆరోగ్యము నిమిత్తమై శ్రీరాముని స్తుతించెను. రామనామకీర్తనమున బాలుడు స్వాస్థ్యమునొందెను. శ్రీజమాల్స్వామి ఏకప్రాసశతకమును పసుర్పాడు గ్రామనివాసియగు రామకవి తన గురువు అగు శ్రీజమాల్ స్వామిని శ్రీరామునిగా భావించి ఏకప్రాస నియమమున రచించెను. ఒకటి రెండు పద్యములలో బిల్వదళ పూజాంకరిష్యామి, హృష్యామి" అవి సంస్కృతాంధ్ర మిశ్రభాషాశైలి కన్పించును. అలానగరయ్య రచించిన సీతారామచంద్రప్రభోశతకమున ఆంగ్ల, ఉర్దూ, పదములు బహుళముగా ప్రయోగింపబడినవి.

చంద్రయ్యదాసు దశరథకుమార శతకమును ఏకాశ్వాసకావ్యముగా పేర్కొనెను. శతకారంభమున పూర్వ ప్రస్తుత కవులతోపాటు తన పితామహుని, అగ్రజుని కవి ప్రస్తుతించుట గమనింపదగినది.

సీతారామచంద్రప్రభుశతకము బుట్టయపేట సీతారామునిపై తాడంకి వేంకటదాసుచే రచింపబడినది. కవి విశిష్టాద్వైతి. ఈతడు శతకారంభమున రామానుజాచార్యులను పన్నిద్ద ఆళ్వారులను ప్రస్తుతించెను. శ్రీ కైవల్య పదము మునర్థించి వేంకట సుబ్బనకవి తారకశతకమును రచించెను. తులసిమాల ధరించినట్లు చంపకోత్పలవృత్తమాలికను, ధరించి తనను ధన్యుని జేయుమని కవి ఈ శతక రూపమున శ్రీరాముని ప్రార్థించెను.

జనమంచి సీతారామస్వామి భక్తి నీతి ప్రధానముగ రాఘవశతకమును రచించెను. సంఘమున ప్రబలిన వరికట్నమువంటి దురాచారములను వానిని పాటించు వ్యక్తులను కవి నిశితముగ విమర్శించెను. కావ్యములలోని దోషములను మాత్రమే గణించు విమర్శకుల నీ కవి గోద్రాలితో పోల్చి వారికి రచయిత సాధకబాధకములు తెలియవని హేళన మొనర్చెను. నరహరి గోపాలాచార్యులు రచించిన శ్రీరామధ్యాన సోపానమున శతక లక్షణములు కలవు. దాశరథి శతకమకుటము నీ కవి స్వీకరించి ఈ శతకమును ప్రౌఢశైలిలో రచించెను. కొమ్మద్ది సుబ్బకవి రచించిన శ్రీరామశతకమున 216 పద్యములు కలవు. కంద పద్యములలో కవి త్రిప్రాసనియమమును పాటించుట గమనింపదగినది. చిలుకూరి శ్రీరాములు రామచంద్రప్రభు శతకమున భారతదేశ పరిస్థితులను కొన్ని పద్మములలో సమీక్షించెను. హిందువులు మహమ్మదీయులు ద్వేష భావము వీడినపుడు, భారతీయులు స్వదేశీ వస్తువులనుపయోగించిననాడు స్వరాజ్యమునచ్చినట్లే అని కవి చాటెను.

మధుర కవి మూలా పేరన్న శ్రీరామప్రభు శతకమున ప్రభుత్వాశాఖలలోని లంచగొండితనమును నిశితముగ విమర్శించెను. తీర్థప్రసాదము లందు కొనుటకును లంచమొసగుట పరిపాటియైనదని పేరన్నశాస్త్రి శ్రీరామునకు నివేదించెను. శాస్త్రిగారి శైలిహృద్యమైనది – ఈ శతకమున భావములు నూత్నోపమానములతో మనోహరముగ వ్యక్తీరింపబడినవి. 'శివానందలహరి' ననుకరించి రామబ్రహ్మశాస్త్రి సీతారామానందలహరి అను శతకమును రచించెను.

కేవల మనుకరణ ప్రాయములైన శతకములలో మహమ్మదలీ కవి జగదభిరామ శతకము; పెద్దిబొట్ల వేంకటప్పయ్య ధరాత్మజాపతి శతకము, సుబ్రహ్మణ్యదాసు శ్రీ కోదండరామశతకము (1894); టేకుమళ్ళ లక్ష్మీ బాయమ్మ దేవ శతకము (1911); చలపతి శర్మ జానకీపతి శతకము (1914); నరసింహశాస్త్రి ఆపదుద్ధారకశతకము (1915); జగన్నాధకవి మోక్షార్థిశతకము (1914); సీతారామమూర్తి శ్రీరామశతకము (1919); పాలుట్ల పాలంకయ్య సీతారామశతకము (1924); ఎం. రామారావు రామశతకము (1925) మరింగంటి వేంకట నరసింహాచార్యుల రాఘవశతకము (1927); తిరునగరి శేషదాసు భద్రాద్రి రామశతకము (1931); గరిగె వెంకటరత్నకవి రామశతకము (1936); గుమ్మరాజు రామకవి ఆపద్బాంధవశతకము (1938); తరిగొప్పుల వేంకటరావు శ్రీరామశతకము (1944); భాగవతుల సుబ్బారావు భద్రగిరి శ్రీరామశతకము (1942); లక్ష్మీనరసింహరాజు సీతాపతిశతకము (1950); మైలవరపు సూర్య నారాయణమూర్తి జానకీజానిశతకము, గోవిందరాజు రామతారకశతకము (1958) మునిస్వామి రఘురామశతకము; పేర్కొనదగినవి.

**91.** జగదభిరామ శతకము రాసిందెవరు ?

(1) మహమ్మదలీ కవి (2) తిరునగరి శేషదాసు

(3) టేకుమళ్ళ లక్ష్మీబాయమ్మ (4) జగన్నాథ కవి

**92.** ఏక ప్రాస నియమములో రచింపబడిన శతకము :

(1) కోదండరామ శతకము (2) జానకీ వల్లభ శతకము

(3) శ్రీజమాల్స్వామి శతకము (4) సీతారామ చంద్ర ప్రబోధ శతకము

**93.** పన్నిద్ద ఆళ్వారులను ప్రస్తుతించిన శతకము :

(1) భద్రగిరి శ్రీరామ శతకము (2) రామతారక శతకము

(3) సీతారామచంద్ర ప్రభు శతకము (4) దశరథ కుమార శతకము

**94.** ఈ క్రింది వాటిలో 'శివానందలహరి' ని అనుసరిస్తూ సాగింది :

(1) తారక శతకము (2) జానకీ వల్లభ శతకము

(3) సీతారామానందలహరి (4) శ్రీజమాల్స్వామి శతకము

**95.** ఆపద్బాంధవ శతకము వెలువడిన సంవత్సరము :

(1) 1938 (2) 1944 (3) 1919 (4) 1927

96. ప్రభుత్వశాఖల లంచగొండితనాన్ని విమర్శించిన శతకము :

(1) రామ తారక శతకము (2) రాఘవ శతకము
(3) శ్రీరామ ప్రభు శతకము (4) భద్రాద్రి రామ శతకము

97. ఈ క్రింది వాటిలో ఏ శతకము ఏకాశ్వాస కావ్యముగా పేర్కొనబడినది ?

(1) తారక శతకము (2) శ్రీరామ ప్రభు శతకము
(3) రాఘవ శతకము (4) దశరథ కుమార శతకము

98. దేవ శతకమును రచించినవారు :

(1) టేకుమళ్ళ లక్ష్మీబాయమ్మ (2) సీతారామమూర్తి
(3) పెద్ది బొట్ల వెంకటసుబ్బయ్య (4) జగన్నాథ కవి

99. 216 పద్యాలున్న శతకము రచించినది :

(1) జనమంచి సీతారామస్వామి (2) వరప్రసాదరాయ కవి
(3) పేరన్న శాస్త్రి (4) కొమ్మద్ది సుబ్బ కవి

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన పద్యభాగమును చదివి 100 నుండి 105 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

అంబ! నవాంబుజోజ్జ్వలకరాంబుజ! శారదచంద్రచంద్రికా
డంబరచారుమూర్తి! ప్రకట స్ఫుట భూషణ రత్న రోచిరా
చుంబితదిగ్విభాగ! శ్రుతిసూక్తవివిక్తనిజప్రభావ! భా
వాంబరవీధి విశ్రుతవిహారి! ననుం గృపఁ జూడు భారతీ!

100. 'కరాంబుజ' పదములోని సంధి :

(1) సవర్ణదీర్ఘసంధి (2) వృద్ధిసంధి (3) గుణసంధి (4) త్రికసంధి

101. పద్యంలో యతి ఏయే అక్షరాలకు చెల్లుతుంది ?

(1) 1 - 12 అక్షరాలు (2) 1 - 13 అక్షరాలు (3) 1 - 10 అక్షరాలు (4) 1 - 11 అక్షరాలు

102. చుంబిత పదంలో గురు లఘు క్రమం :

(1) U I U (2) U U I (3) I I I I (4) U I I

103. పద్యంలోని బిందుపూర్వక బకారం దేనిని తెలుపుతుంది :

(1) లాటానుప్రాసము (2) అనుప్రాసము (3) ముక్తపద గ్రస్తము (4) చేకాను ప్రాసము

104. పద్యం ఏ ఛందస్సులో ఉంది ?

(1) శార్దూలము (2) మత్తేభము (3) చంపకమాల (4) ఉత్పలమాల

**105.** 'నన్నుదయతోమన్నించుము' అని కవి ఎవరిని సంబోధిస్తున్నాడు ?

(1) సరస్వతీ దేవి (2) వేదసూక్తులు (3) పద్యాలు (4) వెన్నెల

**106.** సంకేత భాష గురించి ఈ క్రింది వాటిలో ఏది నిజం కాదు ?

(1) సంకేత భాషకు వ్యాకరణం లేదు

(2) సంకేత భాషకు వ్యాకరణం వుంది

(3) సంకేత భాషలో అనేక రకాలు వున్నాయి

(4) సంకేత భాష సహజ భాష

**107.** వివిధ బృందాలలోని అభ్యాసకులకు ఈ క్రింది అభ్యాసన కార్యకలాపాన్ని ఇవ్వటం జరిగింది. పదజాలాన్ని నేర్చుకునే ఈ కార్యకాలాపాన్ని ఏమంటారు తెలుసుకోండి.

ఈ క్రింది పదాలకు సంబంధించిన పదాలను పదబంధాలను కనుగొనండి.

కుటుంబం సంబంధం అనుభూతి

(1) విమర్శనాత్మక భాషాభివృద్ధి (2) ఉన్నతస్థాయి భాషా నైపుణ్యాలు

(3) ఇతి వృత్తగత పదసంపద (4) విమర్శన విద్యాశాస్త్రం

**108.** వ్యాకరణ బోధన అభ్యాసనంలో విధాన జ్ఞానం (Procedural Knowledge) అంటే :

(1) వ్యాకరణ అంశాన్ని గురించిన సూత్రాలు తెలుసుకోవటం

(2) భాషను, దాని సంస్కృతిని తెలుసుకోవటం

(3) ఒక వ్యాకరణ అంశాన్ని ఎలా చేయాలో తెలుసుకోవటం

(4) వ్యాకరణాంశాన్ని గురించిన పరిజ్ఞానం

**109.** ఒక ప్రత్యేకమైన సమాచారం కోసం ఒక అభ్యాసకుడు వార్తాపత్రికను చదువుతాడు. ఈ పఠనాన్ని ఏమంటారు ?

(1) స్కానింగ్ (2) పఠన నైపుణ్యం

(3) విమర్శనాత్మక పఠనం (4) స్కిమ్మింగ్

**110.** ఒక భాషా ఉపాధ్యాయుడు ఇంగ్లీషులో ఒక కథ చెప్పి విద్యార్థులను దానిని తమకు తెలిసి భాషలో, ఆ తరువాత తరగతిగదిలో అందరికీ తెలిసిన భాషలో చెప్పమంటాడు. ఈ తరహా బోధనాశాస్త్ర వ్యూహాన్ని ఏమని పిలుస్తారు ?

(1) బహుళ భాషా బోధన (2) భాషా సముపార్జన

(3) ట్రాన్స్ లీంగ్వేజింగ్ (4) బహుళ భాషా విధానం

**111.** శ్రేయ 6వ తరగతి విద్యార్థి. తన తండ్రి బదిలీ కావటంతో ఆమె పంజాబ్‌లోని జలంధర్ నుండి తమిళనాడులోని మధురైకి వెళ్ళాల్సి వస్తుంది. ఆమెకు తన మాతృభాష పంజాబీ వచ్చు, తన పాఠశాలలో ద్వితీయ భాషగావున్న ఇంగ్లీషువచ్చు. తన పొరుగువాళ్ళ నుంచి నేర్చుకోవటం వల్ల ఆమెకు తమిళు మాట్లాడం, చదవటం వచ్చు. ఆమెకు ప్రస్తుతం తెలిసిన భాషలను బట్టి ఈ క్రింది వాటిలో ఏ ప్రకటన సరైనది ?

(1) పంజాబీ, తమిళం, ఇంగ్లీషు మూడు భాష నేర్చుకోవటం క్రిందకు వస్తాయి.

(2) ఆమె ఇంగ్లీషు భాషా సముపార్జన క్రిందకు వస్తుంది, పంజాబీ మరియు తమిళం భాష నేర్చుకోవటం క్రిందకు వస్తాయి.

(3) ఆమె పంజాబీ, తమిళం భాషా సముపార్జన క్రిందకు వస్తాయి, ఇంగ్లీషు భాష నేర్చుకోవటం క్రిందకు వస్తుంది.

(4) ఆమె తమిళం భాషా సముపార్జన క్రిందకు వస్తుంది, ఇంగ్లీషు, పంజాబీ భాష నేర్చుకోవటం క్రిందకు వస్తాయి.

**112.** ఒక 7వ తరగతి గది ఉపాధ్యాయురాలు విద్యార్థులను జంటలుగా విభజించి వాళ్ళకు 10 వాక్యాలున్న ఒక కథను ఇస్తుంది. ఆ జంటలో ఒకళ్ళు మొదటి వాక్యంను చదువుతాడు రెండవ వ్యక్తి దానిని రాస్తాడు. రెండవ జంటులో మొదటి వ్యక్తి రెండవ వాక్యం చదువుతాడు, మొదటి వ్యక్తి ఆ వాక్యాన్ని రాస్తాడు. ఆ విధంగా ఆ జంటలు కథను పూర్తి చేస్తాడు. ఆ తరువాత వాళ్ళు ఓరిజనల్ వాచకంతో తాము రాసినది పోల్చి చూసుకుంటారు. ఈ కార్యకలాపాన్ని ఏమంటారు ?

(1) వాక్య ఉక్తలేఖనం (dictation) (2) పరస్పర ఉక్తలేఖనం (dictation)

(3) పరస్పర లేఖనం (4) పరస్పర శ్రవణం

**113.** రోజువారీ, ముఖాముఖి సంపర్కాలలో మాత్రం వాడే భాషను ఇలా అంటారు :

(1) భావప్రసార భాషా నైపుణ్యాలు

(2) సంస్కృత భాష కౌశలం

(3) కాగ్నిటివ్ అకడమిక్ భాషా కౌశలం (CALP)

(4) మౌలిక పరస్పర భావప్రసారణా నైపుణ్యాలు

**114.** ఒక ఉపాధ్యాయుడు ఒక వాచకం / కథ ఇచ్చి దాని అర్థాన్ని, భావాల్ని అధికారం, న్యాయం అనే దృక్పథం నుంచి చదివి చర్చించమని అడుగుతాడు. ఈ సందర్భంలో ఉపాధ్యాయుడు విద్యార్థులలో ఏ అంశాన్ని పెంపొందించాలనుకుంటున్నాడు ?

(1) విమర్శనాత్మక భాషాభివృద్ధి (2) ఉన్నత స్థాయి భాషా నైపుణ్యాలు

(3) విమర్శనాత్మక అక్షరాస్యత సామర్థ్యం (4) విమర్శనాత్మక బోధనశాస్త్రం

**115.** ఒక ఉపాధ్యాయుడు, నలుగురు విద్యార్థులు ఒక బృందంగ ఏర్పడి ఒక సహకార అధ్యయన బృందంగా వివిధ పాత్రలు పోషించే బోధన పద్ధతి. వాచకంలోని పేరాగ్రాఫుకు సంబంధించిన విషయంమీద సంభాషణ జరుగుతుంది. అది సన్నిహిత అభివృద్ధి రంగాన్ని ఏర్పర్చుతుంది. తద్వారా పఠన అవగాహన మెరుగుపడుతుంది. ఈ పద్ధతి :

(1) నిర్మాణవాద పద్ధతి (2) ఆదర్శ / మాదిరి పఠనం

(3) వ్యాకరణ అనువాద పద్ధతి (4) ఇచ్చిపుచ్చుకునే బోధన

116. పరిహార బోధన (Remedial teaching) వీళ్ళ కోసం :

(1) తమ బోధన / అభ్యసన వ్యూహాలను మార్చు కోవాలని అధ్యాపకులు / విద్యార్థుల కోసం

(2) భాషకు సంబంధించిన పేపరులు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలనుకునే అభ్యాసకులు మరియు బోధకుల కోసం

(3) భాషాభ్యసనాలు భాషకు సంబంధించిన కొన్ని అంశాల మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అభ్యాసకుల కోసం

(4) కొంతమంది భాష నేర్చుకునే విద్యార్థులకు బోధించటంలో తమ పద్ధతులను వచ్చుకోవాల్సిన ఉపాధ్యాయుల కోసం

117. 'ఇంటర్‌లింగ్వల్ గుర్తింపు' అంటే ఏమిటి ?

(1) ద్వితీయ భాషను నేర్చుకోవటంలో ప్రాంతీయ భాషకు సంబంధించిన పరిజ్ఞానం జోక్యం చేసుకుంటుందనే అభ్యాసకుడి తీర్పు

(2) వేరు వేరు భాషలను నేర్చుకొవటంలో వేరు వేరు సామర్థ్యాలు అవసరమవుతాయనే అభ్యాసకుడి అవగాహన

(3) ప్రాంతీయ భాషలు కొంత, లక్ష్య భాషలో కొంత ఒకేరకంగా వుందనే అభ్యాసకుడి తీర్పు

(4) ప్రాంతీయ భాషలో కొంత, లక్ష్య భాషలో కొంత వేరువేరుగ వున్నాయనే అభ్యాసకుడి తీర్పు

118. కోజికోడ్‌లో ఒక ప్రత్యేక కమ్యూనిటీ మాట్లాడే మళయాళానికి అక్కడే వుండే మిగతవాళ్ళు మాట్లాడే మళయాళానికి మధ్య కోడింగ్ వ్యత్యాసంవుంది. ఈ ప్రత్యేక బృందం మాట్లాడే మళయాళాన్ని ఏమంటారు ?

(1) మళయాళం యొక్క సామాజిక మాండలికం

(2) అవి రెండూ విభిన్నమైన భాషలు

(3) రెండు రకాల మళయాళం

(4) మళయాళం యొక్క ప్రాంతీయ మాండలికం

119. ఈ క్రింది వాటిలో ఏది విస్తృత పఠనపు ప్రయోజనం కాదు ?

(1) వ్యాకరణం నేర్చుకోవటం పఠించటం (2) సుఖం కోసం చదవటం

(3) ప్రశంస కోసం పఠించటం (4) బాహ్య నిక్షేపం (Extrapolation) కోసం పఠించటం

120. త్రిభాషా సూత్రంకి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది వాస్తవం ?

(1) మాతృభాష / ఇంటిభాష / హిందిగా మొదటి భాష

(2) మాతృభాష / ఇంటి భాష / ఇంగ్లీషు గా మొదటి భాష

(3) మాతృభాష / ఇంటిభాష / ప్రాంతీయ భాషగా మొదటి భాష

(4) ఇంగ్లీషు / హిందీ / ఇంటిభాష / ప్రాంతీయ భాషగా మొదటి భాష

**అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.**

Candidates should attempt the questions from **Part-V (Q.No. 121-150)**, if they have opted **TELUGU** as **Language-II** only.

## PART-V

## LANGUAGE-II

## TELUGU

| |
|---|
| **అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము-V లోని (ప్రశ్న సంఖ్య 121 - 150 లకు) సమాధానాలు రాయాలి.** |

**సూచన : ఈ క్రింది వ్యాసభాగమును చదివి 121 నుండి 128 వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.**

శరీర ధర్మశాస్త్రం 17వ శతాబ్దిలో విడిగా ఒక విజ్ఞానశాస్త్రంగా రూపొందింది. 1578-1657 వరకూ జీవించిన విలియమ్ హార్వే శాస్త్ర ఆవిర్భావంలో ప్రముఖ పాత్ర వహించాడు. ఈ ఆంగ్ల వైద్యుడు రక్త ప్రసారాన్ని కనుగొన్నాడు. 1927లో ఇ. పావ్‌లొవ్, అతడి కృషి గురించి వ్రాస్తూ, "విలియం హార్వే జీవి యొక్క అత్యంత ముఖ్యమైన ధర్మాలలో ఒకటయిన రక్త ప్రసరణని కనుగొన్నాడు. ఆ విధంగా సునిశితమైన మానవ విజ్ఞానానికి సంబంధించిన ఒక కొత్త శాఖకు-జంతువుల శరీర ధర్మ శాస్త్రానికి పునాదులు వేశాడు".

శరీర నిర్మాణ, శరీర ధర్మశాస్త్రాల తదుపరి పెరుగుదలనంతా శాస్త్రీయ పరిశీలనల నూతన పద్ధతులూ, మొత్తం సాధారణ శాస్త్రవిజ్ఞాన అభివృద్ధి నిర్దేశించాయి.

18-19 శతాబ్దాలలో ఎంతో మంది విదేశీ శాస్త్రవేత్తలు శరీర నిర్మాణ, శరీరధర్మ శాస్త్రాలని చాలా అభివృద్ధి పరిచారు. కె. బిష (1771-1802) శరీర నిర్మాణశాస్త్ర సాధారణ సిద్ధాంతాన్ని రూపొందించినవానిగా పరిగణిస్తారు. 1801లో విడుదలయిన "జనరల్ ఎనాటమీ" అనే గ్రంథంలో మానవ శరీర నిర్మాణం గురించిన కొన్ని సాధారణ క్రమబద్ధ నియమాలని ఆయన పొందుపరిచాడు. టి. ష్వాన్ (1810-1882) సజీవ ప్రాణుల నిర్మాణపు కణ సిద్ధాంతాన్ని (1838-1839) రూపొందించాడు. శరీరధర్మశాస్త్రం, దానికి సంబంధించిన వేర్వేరు శాస్త్రీయ శాఖలలో ఎల్. గాల్వనీ (1791లో "జంతు విద్యుత్తు" – సజీవ కణజాలాల్లో జీవ విద్యుత్ దృగ్విషయం కనుగొన్నాడు). క్లాడ్ బెర్నార్ ("జీవి అంతరావరణం" అనే భావాన్ని మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టాడు. ఆ ఆవరణం స్థిరంగా వుండటమనేది జీవికి ఎంతో అవసరం), అలా ఇంకా ఎంతో మంది శాస్త్రవేత్తలు ముఖ్యమైన ఆవిష్కరణలనెన్నో చేశారు.

రష్యలోని మొట్టమొదటి వైద్య శిక్షణ కేంద్రం 17వ శతాబ్దిలో ప్రారంభించబడింది. అప్పటికే వైద్యశాస్త్రం గురించిన సమాచారం రష్యన్ గ్రంథాల్లో వుండేది. శరీర నిర్మాణశాస్త్రాన్ని అస్థిపంజరాల ఆధారంగా అధ్యయనం చేసేవారు. 18వ శతాబ్దంలో పీటర్ 1 ఏలుబడిలో వైద్య పరిచారకుల క్రమబద్ధమైన, నిర్ణితమైన శిక్షణ ప్రారంభించబడింది. వాళ్లలో కొందరు విశిష్టమైన విజ్ఞానశాస్త్రవేత్తలుగా ఆవిర్భవించారు. యమ్.లోమొనొసావ్ అనే మేధావి, విజ్ఞానశాస్త్రవేత్త రష్యాలో జీవశాస్త్రాభివృద్ధికి, వైద్యశాస్త్రాభివృద్ధికి ఎనలేని సేవ చేశాడు. అతడి కృషి ఫలితంగా వైద్య విద్యాలయంతో సహా మొట్టమొదటి రష్యన్ విశ్వవిద్యాలయం మాస్కోలో తెరవబడింది. లొమొనొసావ్ కృషి శరీర ధర్మశాస్త్ర విషయాలపై ప్రభావం చూపింది.

19వ శతాబ్దిలో అనేకమంది రష్యన్ విజ్ఞానవేత్తలు శరీర నిర్మాణ, ధర్మశాస్త్రాల్లో రెండింటిలోనూ కృషిచేయసాగారు. రష్యాలో శరీర నిర్మాణశాస్త్ర విజ్ఞానం ఎదుగుదలపై పి. జగొర్‌స్కి, ఇ.బుయల్‌స్కి, ఎన్. పిరొగొవ్‌ల ప్రభావం అత్యధికంగా వున్నది.

పి. జగొర్‌స్కి (1764-1846) శరీర నిర్మాణ, శరీర ధర్మశాస్త్రాలు రెండింటికి ఆచార్యుడు. ఆయన రక్త ప్రసరణ వ్యవస్థను అధ్యయనం చేశాడు. శరీర నిర్మాణశాస్త్రానికి రష్యన్ భాషలో తొలి పాఠ్యగ్రంథం రచించాడు. ఆయన విద్యార్థులే తొలి శరీర నిర్మాణ విజ్ఞానశాస్త్రజ్ఞులు. ఇ. బుయల్‌స్కి (1789-1866) వారిలో ఒకరు. ఈయన శరీర నిర్మాణం, శస్త్ర చికిత్సలపై అనేక

రచనలు చేశాడు. ఆయన చేసిన కృషి అంతటిలోకి ముఖ్యమైన అంశమేమిటంటే, శస్త్రచికిత్సకు శరీర నిర్మాణ శాస్త్రమెంత అవసరమో సోదాహరణగా చూపించటమే.

శరీర నిర్మాణశాస్త్రం, శస్త్రచికిత్సలే కాక ఎన్నో వైద్య విజ్ఞాన విభాగాలను అధ్యయనం చేసిన రష్యన్ మేధావి, యన్.పిరొగొవ్. శరీర నిర్మాణశాస్త్ర పరిశోధనల్లో శీతలీకరించిన శవాలను క్రమబద్ధంగా ఖండించి అధ్యయనం చేయటాన్ని పిరొగొవ్ ప్రవేశపెట్టాడు. ఒక అవయవానికి మరొక అవయవానికి వున్న సంబంధాన్ని తెలియచేసే 'టొపొగ్రాఫిక్ ఎనాటమీ' ప్రాథమిక వివరాల్ని తెలుసుకునేందుకు ఇదొక మార్గంగా ఆయన ప్రవేశపెట్టాడు. ఆయన రచనలలో అతి విశిష్టమైనది – 'సర్జికల్ ఎనాటమీ ఆఫ్ వేస్కులార్ ట్రంక్స్ అండ్ ఫేషియే'. ఆయన రచనలు వైద్యానికి, ముఖ్యంగా శస్త్రచికిత్సకు, శరీర నిర్మాణశాస్త్ర పరిజ్ఞానం ఎంత అవసరమో తెలియచేస్తుంది.

సెవస్తొపోల్‌ను రక్షించేందుకు 1850లో జరిగిన వీరోచిత పోరాటంలో ఆయన క్షతగాత్రులకు కట్టుకట్టేటందుకు నర్సులను, ఇతర వైద్య పరిచారకులను సంఘటితపరచారు.

శరీర నిర్మాణశాస్త్ర ప్రయోజనాత్మకతను పెంచుతూ, అవయవ ప్రవృత్తిపరమైన విధానంలో రష్యా ఆ శాస్త్రాన్ని పెంపొందించింది. ఈ విధానం ద్వారా, ప్రతి అవయవమూ (విడిగా ఒక భాగం) జీవి యొక్క మొత్తం శరీరంలో భాగంగా గుర్తించబడి, మరల జీవి యొక్క ధర్మాలు చారిత్రక పురోగతులతో పాటు అధ్యయనం చేయబడుతుంది.

బాహ్య వాతావరణం, జీవన పరిస్థితుల ప్రభావం (అందులో సామాజిక, దైహిక పరిస్థితులు రెండూ) రెండూ కూడా అతి ముఖ్యమైనవని పై విధానం తెలియచేస్తుంది. పి. లెస్‌గాఫ్ట్ (1837-1909), అపూర్వమైన పరిశోధనలు చేసి సఫలతను సాధించాడు.

**121.** రష్యన్ భాషలో శరీర నిర్మాణశాస్త్ర గ్రంథం తొలిగా రాసింది :

(1) టి. ష్వాన్ (2) కె. బిష (3) పి. జగొర్‌స్కి (4) ఇ. పావ్‌లొవ్

**122.** జనరల్ అనాటమీ గ్రంథకర్త :

(1) కె. బిష (2) టి. ష్వాన్ (3) విలియమ్ హార్వే (4) ఇ. పావ్‌లొవ్

**123.** జీవి అంతరావరణం అనే భావాన్ని చెప్పింది :

(1) టి. ష్వాన్ (2) కె. బిష (3) క్లాడ్ బెర్నార్ (4) ఎల్. గాల్వనీ

**124.** వైద్యశిక్షణ కేంద్రం ప్రారంభింపబడిన సంవత్సరం :

(1) 1927 (2) 19వ శతాబ్దం (3) 17వ శతాబ్దం (4) 18వ శతాబ్దం

**125.** సజీవ ప్రాణుల నిర్మాణపు కణ సిద్ధాంత రూపకర్త :

(1) కె. బిష (2) యమ్. లొమొపావ్

(3) విలియం హార్వే (4) టి. ష్వాన్

**126.** శరీర నిర్మాణ, శరీర ధర్మశాస్త్రాల ఆచార్యుడు :

(1) కె. బిష (2) టి. ష్వాన్ (3) పి. జగొర్‌స్కి (4) ఇ. బుయల్‌స్కి

**127.** ఈ క్రింది వారిలో పి. జగొర్‌స్కి విద్యార్థి :

(1) లొమొనొపావ్ (2) కె. బిష (3) విలియం హార్వే (4) ఇ. బుయల్‌స్కి

**128.** రక్త ప్రసారాన్ని కనుగొన్నది :

(1) ఎల్. గాల్వనీ (2) విలియం హార్వే (3) కె. బిష (4) టి. ష్వాన్

**సూచన : ఈ క్రింద ఇవ్వబడిన వ్యాసభాగమును చదివి 129 నుండి 135 వరకు గల ప్రశ్నలకు సమాధానలు రాయండి.**

క్రీ.శ. 1640లో షాజహాన్ చక్రవర్తి కొడుకు దారాషికోహ్ కాశ్మీర యాత్రకు పోయినప్పుడు అక్కడ అతడు ఉపనిషత్తులను గూర్చి విన్నాడు. తర్వాత అతడు వాటిని అధ్యయనం చేసాడు. ఖురాన్ చదివిన తర్వాత అతని హృదయంలో ఎన్నో సందేహాలు ఉద్భవించినవి. ఆ సందేహాలకు సమాధానాలు వెతుకుతూ అతడు బైబిల్ మొదలైన మతగ్రంథాలను చదివాడు. కాని ఎక్కడా అతనికి వాటి సమాధానాలు దొరకలేదు. చివరకు అతనికి ఉపనిషత్తుల పఠనంతో సరియైన సమాధానాలు దొరికినవి. ఖురాన్‌లో అవ్యాఖ్యాతమైన గూఢ తత్త్వ రహస్యాలకు సమాధానాలు ఉపనిషత్తుల్లోనే వున్నవని. ఖురాన్‌లో పేర్కొనబడిన "కితాబిల్ మక్నునిన్" – (మరుగునవున్న పుస్తకం) ఉపనిషత్తులే అని దారాషికోహ్ తన ఉపనిషత్తుల ఫారసీ భాషానువాదం పీఠికలో చెప్పివున్నాడు. అతడు 50 ఉపనిషత్తులను "సిర్ర–ఏ–అక్బర్" (మహాన్ రహస్యం) అనే పేరుతో ఫారసీ భాషలోకి అనువదించాడు. ఈ అనువాదం ఇప్పుడు లభిస్తున్నది. దీనిలోని ఫారసీ భాషా శైలి సరళంగా వున్నదని, విషయ వివరణ సుబోధకంగా చేయబడి ఉదాత్తంగా వున్నదని మున్షీ మహేశ్వర ప్రసాద్ తెలిపివున్నాడు. క్రీ.శ. 1657లో కాశిలో రాజప్రతినిధిగా వున్నప్పుడు దారాషికోహ్ 50 ఉపనిషత్తులను అక్కడి పండితుల సహాయంతో ఆరు నెలలు శ్రమించి అనువదించాడట. ఈ సమయంలోనే అతనికి జగన్నాథ పండితునితో పరిచయమేర్పడి వుంటుంది. ఆ పండితుని దగ్గర శిక్షణ కూడ పొంది వుంటాడు. ఉపనిషత్కర్తలైన ఋషులకు దారా ఎంతో శ్రద్ధతో అభివాదం చేసాడు. దారా ఉపనిషత్తుల అనువాద గ్రంథాల చేత ముస్లిం ఫకీర్లు చాల ప్రభావితులైనారు. సూఫీమతంలోని అద్వైతభావానికి ఉపనిషత్తుల్లోని అద్వైతభావమే మూలమని చెప్పాలి. వివిధ మతసంప్రదాయాల్లో వుండే విభేదాలు ఉపనిషత్తుల్లోని తాత్త్వికాలోచనలో సమన్వయం కావడం చూస్తాం. ధార్మికైక్యతకు, సర్వమానవ తాత్త్విక చింతనకు నిదర్శనంగా నిలిచినవి ఉపనిషద్గ్రంథాలు.

క్రీ.శ. 1775 ప్రాంతంలో అయోధ్య నవాబు శుజావుద్దౌలా దగ్గర వున్న ఫ్రెంచ్ రెసిడెంటు ఎమ్. గెంటిల్ అనే ఆయన దారాషికోహ్ ఉపనిషత్తుల ఫారసీ భాషానువాద ప్రతిని ఫ్రాన్స్‌లో వుండే ఎంకెటిల్ దుపరే (Anquetial Duperron) అనే ఆయనకు పంపాడు. ఈ అనువాద ప్రతి మరొకటి కూడ దుపరేకు దొరికింది. ఈ రెండు ప్రతులను ఆధారంగా పెట్టుకొని ఆయన దాన్ని ఫ్రెంచ్, లాటిన్ భాషల్లోకి అనువదించాడు. లాటిన్ అనువాదం "ఔపనేఖత్" (Oupnekhat) పేరుతో క్రీ.శ. 1801-2లో పారిస్ నుంచి ప్రచురితమైంది. ఫ్రెంచ్ అనువాదం ప్రచురింపబడలేదు. లాటిన్ అనువాదం అసంపూర్ణంగా, అసమగ్రంగా వున్నది. అయినా లాటిన్ అనువాద గ్రంథం ఎంతో మంది ఐరోపా విద్వాంసులను ఆకర్షించింది. వారిలో ప్రముఖుడు అర్థర్ షాపనౌవర్. ఆయన ఆ గ్రంథాన్ని చదివి గాఢద్యాన్ని చెందినాడట! క్రీ.శ. 1808లో దుపరే లాటిన్ గ్రంథం జర్మన్ భాషలోకి అనువదింపబడింది. అది ఎంతో మంది జర్మన్ తత్త్వవేత్తలను ఆకర్షించింది. దానిచేత వారు చాల ప్రభావితులైనారు. వారి ఆలోచనాధార కొత్త మార్గాలను పట్టింది. ప్రాచ్య విద్యలను వారు ఇంకా పరిశోధించసాగారు. దీని అంతటిచేత ప్రభావితుడై రాజా రామ్ మోహన్‌రాయ్ క్రీ.శ. 1816-19 నడుమ కొన్ని ఉపనిషత్తులను ఇంగ్లీషులోకి అనువదించి మూల గ్రంథాలతో సహా ప్రచురించాడు. క్రీ.శ. 1820-30 నడుమ ఓథమర్ ఫ్రాంక్ అనే పండితుడు ఉపనిషద్గ్రంథాల సంక్షిప్త సంస్కరణను ప్రచురించాడు. జె.డి. లజూయినాస్ అనే ఆయన "భారతీయ భాష, వాఙ్మయం, ధర్మం మరియు తత్త్వజ్ఞాన సంబంధి అన్వేషణ" అనే పేరుతో దుపరే లాటిన్ అనువాదాన్ని ఫ్రెంచ్ భాషలోకి అనువదించాడు.

క్రీ.శ. 1850, 1853ల్లో ప్రొఫెసర్ వేబర్ "ఇండిషె స్టుడియెన్" అన్న పుస్తకాన్ని ప్రచురించాడు. 17 భాగాలుగా ప్రచురింపబడిన ఈ పుస్తకంలో దారా షికోహ్ ఉపనిషత్తుల ఫారసీ అనువాదాలు సంపాదీకరింపబడి ప్రచురింపబడినవి. వీటిల్లో లాటిన్ అనువాదంలో

వున్న లోపాలను ఎన్నిటినో వేబర్ ఎత్తి చూపాడు. క్రీ.శ. 19వ శతాబ్దంలో ఓటో బ్యోట్‌లింక్; అల్ఫ్రెడ్ హిల్లేబ్రాంట్, యోహన్నస్ హెర్టెల్, ఎడ్వర్డు రోయిర్ అనే జర్మన్ పండితులు ఉపనిషత్తులను అనువాదం చేసారు. పాల్ దయస్సన్ (క్రీ.శ. 1845-1919) ఉపనిషత్తుల విషయంలో చేసిన కృషి చెప్పుకోదగ్గది. ఆయన వాటి మీద మంచి అధికారం కలవాడు. అతడు 60 ఉపనిషత్తుల జర్మన్ అనువాదాలను క్రీ.శ. 1897లో ప్రచురించాడు. ఇది అనేక ముద్రణలను అందుకొని జర్మన్ దేశియులకు ఆదరణయోగ్యమైంది. అంతేగాక క్రీ.శ. 1899లో "దీ ఫీలోసఫీ డెర్ ఉపనిషదన్" అన్న పుస్తకాన్ని దయస్సన్ రచించాడు. మాక్స్‌ముల్లర్ "సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ది ఈస్ట్" అన్న గ్రంథమాలలో 12 ఉపనిషద్గ్రంథాలను ఆంగ్లానువాదాలతో ప్రకటించాడు. హెర్మన్ ఓల్డెన్‌బర్గ్ క్రీ.శ. 1915లో "దీ లెహెరే డెర్ ఉపనిషదన్ ఉండ్ దీ ఆన్‌షాపుంగ్ డెస్ బుద్ధిజముస్" (The Doctrine of the Upnishads and the beginnings of Buddhism) అన్న పుస్తకాన్ని ప్రచురించాడు. క్రీ.శ. 1921లో ఆర్.ఇ. హ్యూబుమ్ సంపాదీకరించి ఆక్స్‌ఫర్డు నుంచి మూల ఉపనిషద్గ్రంథాలను ప్రచురించాడు.

**129.** ఉపనిషత్తులను ఫారసీ భాషకు తర్జుమా చేసింది :

(1) ఎంకెటిల్ దుపరే (2) దారా షికోహ్

(3) మున్షీ మహేశ్వర ప్రసాద్ (4) ఎమ్. గెంటిల్

**130.** ఉపనిషత్తులను ఫ్రెంచ్, లాటిన్ భాషలోకి అనువదించినవారు :

(1) మున్షి మహేశ్వర ప్రసాద్ (2) యెహన్నస్ హెర్టెల్

(3) ఎంకెటిల్ దుపరే (4) ఎమ్. గెంటిల్

**131.** దుపరే గ్రంథం జర్మన్ భాషలోకి ఎప్పుడు అనువదింపబడింది ?

(1) క్రీ.శ. 1801 (2) క్రీ.శ. 1657 (3) క్రీ.శ. 1808 (4) క్రీ.శ. 1850

**132.** మాక్స్ ముల్లర్ రచన ఈ క్రింది వాటిలో ఏది ?

(1) దీ లెహెరే డెర్ ఉపనిషదన్ ఉండ్ దీ ఆన్‌షాపుంగ్ డెస్ బుద్ధజముస్

(2) ఔపనేఖత్

(3) ఇండిషె స్టుడియెన్

(4) సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ది ఈస్ట్

**133.** ఉపనిషత్తులను ఆంగ్లంలోకి అనువదించి మూల గ్రంథాలలో ప్రచురించినవారు :

(1) రాజా రామ్‌మోహన్ రాయ్ (2) ఎమ్. గెంటిల్

(3) పాల్‌దయస్సన్ (4) ఆర్థర్ షాపనోవర్

**134.** ఔపనేఖత్ అనువాదం చదివి గాద్గద్యం చెందినవారు :

(1) ప్రొఫెసర్ వెబర్ (2) ఆల్ఫ్రెడ్ హిల్లేబ్రాండ్

(3) ఆర్థర్ షాప నౌనర్ (4) ఎడ్వర్డ్ రోయక్

**135.** ఉపనిషత్తుల లాటిన్ అనువాదం ఏ పేరుతో ప్రచురితమైంది ?

(1) ఔపనేఖత్ (2) జె.పి. లజుయినాస్

(3) కితాబిల్ మక్నునిన్ (4) సిర్ర–ఏ–అక్బర్

**136.** ఈ క్రింది వాటిలో భాషా విద్యకు సంబంధించిన జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం వాస్తవం కాదు ?

(1) భారతీయ భాషాల్ని త్రిభాషా సూత్రం క్రింద అధ్యయనం చేయటం

(2) ఇంగ్లీషు భాషను త్రిభాషా సూత్రం క్రింద అధ్యయన చేయటం

(3) ప్రాచీన భాషలను త్రిభాషా సూత్రం క్రింద అధ్యయనం చేయటం

(4) మాతృభాష / ఇంటి భాషలను త్రిభాషా సుత్రం ప్రకారం అధ్యయనం చేయటం

**137.** ఏడవ తరగతి గదిలో ఒక ఉపాధ్యాయురాలు విద్యార్థులను శ్రద్ధగా వినమని చెప్పి 5 ఇంగ్లీషు వాక్యాలను రెండు సార్లు చదివింది. ఆ తరువాత విద్యార్థుల్ని నలుగురు చొప్పున బృందాలుగ విడిపోయి తను చదివిన వాక్యాలకు దగ్గరగ వుండేటట్లు. అచ్చం వాటిలాగ కాకుండా తిరిగి రాయమని అడుగుతుంది. ఈ కార్యకలాపాన్ని ఏమంటారు ?

(1) సామూహిక డిక్టేషన్ (2) శ్రవణ కార్యకలాపం

(3) లేఖన కర్యకలాపం (4) పేరాగ్రాఫీ డిక్టేషన్

**138.** ఒక భాషలో బాగా రాయటానికి ఈ క్రింది వాటిలో ఏ క్రమం అవసరం ?

(1) మేథోమథనం – పాయింట్లు రాసుకోవటం –డ్రాఫ్ట్ రాయటం – అవుట్‌లైన్ తయారు చేయటం – ముగించటం

(2) మేథోమథనం – పాయింట్లు రాసుకోవటం – అవుట్‌లైన్ తయారు చేసుకొవటం – డ్రాఫ్ట్ రాయటం – ఎడిట్ చేయటం – ముగించటం

(3) మేథోమథనం – అవుట్‌లైన్ తయారు చేయటం – డ్రాఫ్టింగ్ – పాయింట్లు రాసుకోవటం –ఎడిటింగ్ – ముగించటం

(4) మేథోమథనం – పాయింట్లు రాసుకోవటం – డ్రాఫ్ట్ రాయటం – అవుట్‌లైన్ తయారు చేయటం – ఎడిటింగ్ – ముగించటం

**139.** భాష నేర్చుకోవటం గురించి ఈ క్రింది వాటిలో ఏది సరైనది ?

(1) ద్వితీయ భాష నేర్చుకోవటంలో ప్రాంతీయ/మొదటి భాషకు సంబంధించిన జ్ఞానం మద్ధత్తుగా వుంటుంది.

(2) మొదటి భాష నేర్చుకోవటం రెండవ భాష నేర్చుకోవటం అనే రెండూ వేరు వేరు విషయాలు.

(3) ద్వితీయ భాషను నేర్చుకునే క్రమంలో ప్రాంతీయ/మొదటి భాషకు సంబంధించిన జ్ఞానం జోక్యం చేసుకుంటుంది.

(4) ద్వితీయ భాష నేర్చుకోవటంలో ప్రాంతీయ/మొదటి భాషకు సంబంధించిన జ్ఞానంతో ఎటువంటి సంబంధం వుండదు.

140. ఈలవ్ అనే 7వ తరగతి విద్యార్థి కన్నడ, మరాఠీ, హిందీ, ఇంగ్లీషు అనే నాలుగు భాషలు మాట్లాడుతాడు. తన తల్లిదండ్రులతో మాట్లాడేటప్పుడు తను ఆ నాలుగు భాషలను స్వేచ్ఛగా ఉపయోగిస్తాడు. పాఠశాలలో తన స్నేహితులకు, ఉపాధ్యాయులకు తెలిసిన హిందీ, కన్నడ, ఇంగ్లీష్ మాట్లాడుతాడు. ఈ ఆచరణను ఏమంటారు ?

(1) కోడ్ మూవింగ్
(2) ఇంటర్ లాంగ్వేజ్
(3) ట్రాన్స్‌లింగ్వల్ సామర్థ్యం
(4) కోడ్ మిస్సింగ్

141. ఈ క్రింది వాటిలో ఒకటి విద్యాత్మక భాషలో సామర్థ్యాన్ని లేక అనే విషయ సంబంధి అంశాలలో అవసరమైన భాషను సూచిస్తుంది :

(1) భావ ప్రసార భాషా కౌశలం
(2) కాగ్నిటివ్ అకడమిక్ భాషా కౌశలం
(3) అంతర్ భాషా కౌశలం
(4) బెసిక్ ఇంటర్ పర్సనల్ కమ్యునికేషన్ నైపుణ్యాలు

142. విద్యార్థులు పరిశీలనలో వున్న ఒక అంశానికి సంబంధించి వాళ్ళు మరింత లోతుగా అర్థం చేసికునేందుకు దానిని సంబంధించిన వ్యతిరిక్త దృక్పథాన్ని వ్యక్తీకరించటం జరిగింది. ఇది విద్యార్థులలో దేన్ని పెంపొందించటానిని చేయబడింది :

(1) విమర్శనాత్మక అక్షరాస్యత
(2) అక్షరాస్యత అభివృద్ధి
(3) విమర్శనాత్మక విశ్లేషణ
(4) క్రమ ఆధారిత బోధన శాస్త్రం

143. ఒక ఉపాధ్యాయురాలు 6వ తరగతి గదిలోని గరిటె, పళ్లెం, పాత్రలు పెట్టి, పాన లాంటివి తెచ్చి వాటిని వర్ణిస్తూ పదాల్ని వంటిగదిలో సామన్లు పరిచయం చేయాలనే తీసుకు రావటం జరిగింది. భాషా బోధనలో ఈ వస్తువులను ఏమంటారు ?

(1) వంట పరికరాలు
(2) నిజ జీవిత కార్యకలాపాలు
(3) బోధన పరికరాలు
(4) రియాలియ

144. సామాజికశాస్త్రం తరగతి గదిలో విద్యార్థులు ఇవ్వబడిన ఉపన్యాసం నుండి ప్రధాన అంశాలను గ్రహించి, ఆ ఉపన్యాసాన్ని గుర్తు పెట్టుకుంటారు. ఈ నైపుణ్యాన్ని ఏమంటారు ?

(1) లేఖన నైపుణ్యం
(2) కాగ్నిటివ్ నైపుణ్యం
(3) అధ్యయన నైపుణ్యం
(4) శ్రవణ నైపుణ్యం

145. అభ్యాసన ఫలితాలు అభ్యాసకులకు ఈ సామర్థ్యాన్ని ఇస్తాయి :

(1) అన్ని నైపుణ్యాలను కనీస స్థాయిలో పొందటం
(2) కొలవదగిన స్థాయిలో భాషాంశాలను సాధించటం
(3) కొలవదగిన పదాల్లో వ్యాకరణ జ్ఞానాన్ని సాధించటం
(4) కొలవదగిన పదాల్లో సామర్థ్యాలను పొందటం

146. ట్రాన్స్ లాంగ్వేజింగ్ అంటే ఏమిటి ?

(1) తరగతి గదిలో వనరుగా ఒక భాషకంటే ఎక్కువ భాషల్ని వనరులుగా వాడే బోధనశాస్త్ర క్రమాన్ని అది సూచిస్తుంది

(2) అది పాఠశాలలో ఎన్ని భాషలు నేర్పాలి అనే విద్యా విధానానికి సంబంధించిన భాష

(3) భాషల బోధన–అభ్యసనంలో ఒక భాష నుంచి మరొక భాషకు మారటాన్ని తెలియజేస్తుంది

(4) కాలక్రమంలో భాషలు ఎలా మారతాయనే అవగాహనను అది సూచిస్తుంది

147. ఈ క్రింది ఒక ప్రశ్న ఇవ్వబడింది. దాన్ని చదివి అది దేనికి చెందుతుందో గుర్తించండి.

ఆ చిన్న పిల్ల కథ చదివి ఆమె బాధ, ధైర్యం, వాటిని ఆమె ఎదుర్కొన్న తీరుచూసి నువ్వు చలించి పోయావు. ఆమెను అభినందిస్తూ నువ్వొక లేఖ రాయాలి. ఆ లేఖన 120 పదాల్లో రాయి.

(1) బాహ్యనిక్షేప ప్రశ్న (2) ప్రవచనాత్మక ప్రశ్న

(3) వ్యక్తీకరణ ప్రశ్నలు (4) పొడవు సమాధానపు ప్రశ్న

148. త్రిభాషా సూత్రానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది వాస్తవం ?

(1) పిల్లలందరూ తమ పాఠశాల విద్యను అధికృత భాష హిందీలో మొదలిపెట్టు తమ హైస్కూల్ విద్య ముగిసే సమయానికి కనీసం మరో రెండు భాషాల్ని కలుపుకుంటారు.

(2) పిల్లలందరూ తమ పాఠశాల విద్యను మాతృభాష/ఇంటి భాషలో మొదలు పెట్టి తమ హైస్కూలు విద్య ముగిసే నాటికి కనీసం మరో రెండు భాషల్ని కలుపుకుంటారు.

(3) పిల్లలందరూ తమ పాఠశాల విద్యను ఇంగ్లీషు/ఇంటి భాషలో మొదలు పెట్టి వాళ్ళ హైస్కూల్ దశకు చేరుకునేటప్పటికి కనీసం మరో రెండు భాషలు కలుపుకుంటారు.

(4) పిల్లలందరూ తమ పాఠశాల విద్యను రాష్ట్ర భాషతో ప్రారంభించి హైస్కూల్‌కు చేరేలోపు మరో రెండు భాషలు కలుపుకుంటాడు.

149. ఈ క్రింది వాటిలో ఏది భాషాభ్యసనంలో 'మౌఖిక డ్రిల్లింగ్', భాష యొక్క సాంప్రదాయ అంశాల మీద పూర్తి అవగాహన అనేవి అత్యంత అవసరమో చెప్పే పద్ధతి :

(1) వ్యాకరణ అనువాద పద్ధతి (2) సంపూర్ణ భౌతిక స్పందన

(3) ఆడియోలింగ్విలిజం (4) భావ ప్రసార భాషా బోధన

150. ప్రకటనాత్మక జ్ఞానం అంటే :

(1) ఒక వ్యాకరణ అంశంలో తప్పును గుర్తించటం

(2) వ్యాకరణ అంశాల్ని ఎలా చేయాలో తెలుసుకోవటం

(3) ఒక భాషలో పదాన్ని వుచ్ఛరించటం తెలుసుకోవటం

(4) వ్యాకరణ అంశానికి సంబంధించిన జ్ఞానం

- o O o -

SPACE FOR ROUGH WORK

## క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ–2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే **నలుపు/నీలి బాల్ పెన్నుతో** నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

6. OMR సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.

7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్–ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీనిని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.

9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది. హాజరు పత్రంలో కేటాయించిన స్థలంలోనే పరీక్షార్థులు తమ ఎడమచేతి బొటన వేలు ముద్రను వేయాలి.

12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

14. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.

15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

## निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **नीले/काले बॉल पॉइन्ट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के कोड या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका कोड व संख्या को परीक्षार्थी सही तरीके से उपस्थिति-पत्र में लिखें।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और परीक्षार्थी विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं उपस्थिति-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार उपस्थिति-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान उपस्थिति-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी परीक्षण संस्था के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला परीक्षण संस्था के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी भी परिस्थिति में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

## READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Blue / Black Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against the candidate including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Examining Body with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Examining Body.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***